# కేంద్రం సహకారంతో అభివృద్ధి చేస్తాం

- పట్టణాభివృద్ధికి రూ.37 కోట్ల టెండర్లు
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 28: కేం ద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో భేష జాలకు వెళ్లకుండా వారి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేం ద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.37 కోట్లకు సంబంధించి త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు. మరో రూ.47కోట్లకు ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపామ న్నారు. రూ.260 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మెగా కంపెనీ లెటర్ ఆఫ్ ఇండెంట్ టెండర్ ద క్కించు కున్నదని, ఇంకా రూ.600కోట్లకు ప్రపో జల్స్ తయారు చేసి కేంద్రానికి పంపా మని తెలిపారు. కేంద్ర, రాష్ట్రాలు చేయి కలిపితేనే అభివృద్ధి సాధ్యమన్నారు. కా ర్యక్రమంలో ము న్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు సిరాజ్‌ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, బెనహర్, సాయిబాబా తదిత రులు పాల్గొన్నారు.

***విద్యారంగం అభివృద్ధికి కృషి..***

పాలమూరు, జూన్ 28 : మహబూ బ్‌నగర్‌లోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం పీజీ కళాశా లలోని ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు జాతీయ స్థాయి సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అ తిథులుగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రె డ్డి, పీయూ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ మధుసూ దన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగ అభి వృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఐసీఎస్ ఎస్ఆర్ డైరెక్టర్ డా.సుధాకర్‌రెడ్డి మా ట్లా డుతూ విద్యార్థులు సమాజంలోని సాధా రణ సమస్యలపై రీసెర్చ్ చేయాలని, సో షల్ మీడియాను వినియోగించుకోవాల న్నారు. పీయూ రిజిస్ట్రార్ డా.మధుసుద న్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక శాస్త్ర పురోగ తిని వివరించారు. సభాధ్యక్షుడు డా.జ మ్మికాటన్, కళాశాల ప్రిన్సిపాల్ డా.విజ య్‌కుమార్ మాట్లాడారు.

***పాఠ్యపుస్తకాల పంపిణీ..***

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శుక్రవారం పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు ఎమ్మెల్యే యె న్నం శ్రీనివాస్‌రెడ్డి పంపిణీ చేశారు. ఇం టర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధిం చేలా కృషి చేయాలని తెలిపారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

నారాయణపేట రూరల్, జూన్ 28: పేట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అమ్మకోళ్ళ శ్రీనివా స్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య స మావేశం ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో బాలాజీ తెలిపారు.

# గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



గండీడ్ లో కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

గండీడ్, జూన్ 28: ని రంతరం గ్రామాలాభివృద్ధి కృషి చేయనున్నట్లు పరిగి ఎ మ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలి పారు. శుక్రవారం మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదా రులకు కల్యాణలక్ష్మి చెక్కు లు పంపిణీ చేశారు. అనంత రం రంగారెడ్డిపల్లిలో ఎస్సీ క మ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు, జానంపల్లి, కస్లాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్లు గోవిందుపల్లిలో బీ టీ, సీసీ రోడ్లను ప్రారంభించారు. అనం తరం వెన్నాచేడ్‌లోని ఓ ఫం క్షన్ హాల్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, జెడ్పీ టీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అ ధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, రంగారెడ్డిపల్లి ఎంపీటీసీ శైలజ, గండీడ్ ఎంపీటీసీ బాల య్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పుల్లా రెడ్డి, చిన్నయ్య, పులీందర్‌రెడ్డి, బాలవర్ధ న్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that our client Veera Machineni Venkata Ramana S/o. Late B. Venkat Rao is the owner of the properties mentioned below. One, Smt. Palli Jayashree W/o. Late V. Radhakrishna (D/o. P. Narasimhulu), as was badly treated by her husband by assaulting her brutally causing burns on her hands etc., unable to meet the torture as our client's father Venkat Rao and her father Narasimhulu knew each other, having worked together, she came to live with our client's father in the year 1986 leaving her son and daughter. Since then, she has been living mostly with our client's father. Taking pity on her, on humanitarian grounds, he provided a job in the school being run by him at Chikadpally. She was appointed as a LKG teacher in 1986. During 1986-87 as she had an ulcer and vomited blood, she was taken care by our client's father and she was hospitalised as there was no body to take care of her. On her request, she was allowed to complete her B.E.D. and M.E.D. through Annamalai Correspondence Course at the expense of our client's father. She was appointed as head mistress in the year 2000, because of such acquaintance, certain properties were also purchased in her name by our client, for which the entire consideration was paid by our client only through cheques issued by him to the vendor as she had no capacity to purchase any such land and even the constructions were made by our client only. Although her son never visited after she left the company of her husband, having gone abroad to USA and returned, his marriage was also performed by our client. Inspite of all the above facts which are well within the knowledge of the said son and daughter of the said Smt. JayaShree who never bothered to take care of her, having 'temporarily come down to Hyderabad, are understood to be prevailing upon and forcing her to alienate the lands/properties standing in her name to third parties without any right or title. It is also brought to our notice that the said Jayashree suffered from Alzheimers & Parkinsons and continues to suffer from Mental Dementia and is not in a sound mind. Although, she does not have any intention to cheat the persons who took care of her and made her to survive, her children are forcing her to alienate the properties. In the light of above position, the general public arc hereby cautioned not to purchase any of the properties mentioned below although the deeds are in the name of her. Inspite of this Notice, if they purchase any of the properties they will be doing so in their own risk and they will not be deemed to be the bonafide purchasers and such transactions are liable to be null and void.

**The details of the properties are as under**

1. All that the agricultural lands admeasuring 2 acres 10 guntas situated at Sy No. 183/U situated at Nerellapalle Village, Balanagar Mandal, Mahaboobnagar District
2. All that the agricultural lands admeasuring 1 acre 30 guntas situated at Sy No. 185/a situated at Nerellapalle Village, Balanagar Mandal, Mahaboobnagar District
3. All that the agricultural lands admeasuring 4 acres 25 guntas situated at Sy No. 179/AA situated at Nerellapalle Village, Balanagar Mandal, Mahaboobnagar District
4. All that the agricultural lands admeasuring 1 acre 32 guntas situated at Sy No. 180/AA situated at Nerellapalle Village, Balanagar Mandal, Mahaboobnagar District
5. All that the agricultural lands admeasuring 1 acre 12 guntas situated at Sy No. 182 aa 2/2 situated at Nerellapalle Village, Balanagar Mandal, Mahaboobnagar District
6. All that the agricultural lands admeasuring 27 guntas situated at Sy No. 183/e/3 situated at Nerellapalle Village, Balanagar Mandal, Mahaboobnagar District

Sd/- **M/S. MAHADEV ASSOCIATES**
ADVOCATES
15-93, Kodandaramnagar, Dilsukhnagar, Hyderabad-500060.
**Cell: 9700380730**

# వ్యాధులపై అప్రమత్తత అవసరం

- డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణ



అడ్డాకుల మండలంలోని శాఖాపూర్‌లో పైకప్పు లేని కుళాయి గుంతను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో కృష్ణ

మూసాపేట(అడ్డాకుల), జూన్ 28 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణ తెలిపారు. అడ్డాకుల మండలంలోని శాఖా పూర్‌లో శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రై డే కార్యక్ర మాన్ని శుక్రవారం డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సీజనల్ వ్యాధులపై ప్రజలను చైతన్యం చేయాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా గ్రామంలో పర్యటిస్తూ నిల్వ నీటిని ఉం డడం వల్ల ఆ నీటిలో లార్వ ఉత్పత్తి జరిగి దోమలుగా మారుతాయని చెప్పారు. అదేవిధంగా ఈగలు కూడా పెరిగి డెంగీ, మలేరియా తదితర వ్యాధులు వచ్చే అవ కాశం ఉంటుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండా లని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సుష్మా, నాగ రాజు, సుభాష్ చంద్ర, వెంకటేశ్, భాస్కర్, లలిత తది తరులు ఉన్నారు.

***పరిసరాల పరిశుభ్రత ముఖ్యం***

దేవరకద్ర, జూన్ 28 : ఇంటి పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమని మేజర్ గ్రామ పంచా యతీ కార్యదర్శి సీతానాయక్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్త లతో కలిసి పట్టణంలోని వార్డుల్లో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.

***పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి..***

నారాయణపేట టౌన్, జూన్ 28: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు కలుగకుండా ఉండాలంటే పరిసరా లను శుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్లు నిల్వలేకుండా చూసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, క మిషనర్ సునీత అన్నారు. శుక్రవారం పురపాలక సం ఘం ఆధ్వర్యంలో పట్టణంలోని 7, 8, 10, 15 తదిత ర అన్ని వార్డుల్లో ఫ్రై డే- డ్రై డే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు ఇళ్ల ఆవరణలో ఉన్న కూ లర్లు, డ్రమ్ములు, టైర్లు, పూలకుండీల్లో నిల్వఉన్న నీటిని పారబోయించారు. ప్రతి శుక్రవారం నీటిని ఖాళీ చేసి పొడిగా ఉంచాలన్నారు. కౌన్సిలర్లు శిరీష, రాజేశ్వరి, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, ఆర్‌పీలు పాల్గొన్నారు.

***నీరు నిల్వ ఉంచొద్దు..***

కోస్గి, జూన్ 28: కోస్గి పురపాలక సంఘంలో ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కౌన్సిలర్లు, కమిషనర్, మేనేజర్, వార్డు ఆఫీసర్లు, కా ర్యాలయ సిబ్బంది వార్డుల్లో తిరుగుతూ ప్రజలకు అ వగాహన కల్పించారు. నీటిని నిల్వ ఉంచకూడదని మున్సిపల్ కమిషనర్ శశిధర్ ప్రజలకు వివరించారు. అంతకుముందు కోస్గి పట్టణంలో మున్సిపల్ సిబ్బంది, అధికారులతో వార్డుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పోలీస్ ఉద్యోగం ఉన్నతమైనది

- నారాయణపేట ఎస్పీ యోగేశ్ గౌతమ్



మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, జూన్ 28: సమాజంలో శాంతియుత వాతావరణంలో ప్రజలు జీవించేలా సేవలందించే పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. నారాయణపేట అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తిం చిన నాగేంద్రుడు, కంట్రోల్ రూం ఎస్సైగా పనిచేసిన వేమన్న ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎ స్పీ హాజరై మాట్లాడారు. అనంతరం అదనపు ఎస్పీ, ఎస్సై దంపతులను ఎస్పీతో పాటు ఇతర పోలీసు అధికారులు, సి బ్బంది పూలమాల శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజే శారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్, నాగర్‌కర్నూ ల్ అదనపు ఎస్పీ భరత్, డీఎస్పీ లింగయ్య, సీఐలు రాం లాల్, రాజేందర్‌రెడ్డి, శివశంకర్ పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్



స్టాక్ వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

దామరగిద్ద, జూన్ 28: ప్రభుత్వ ద వాఖానలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం దామరగిద్ద ప్రభుత్వ దవాఖానను ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఈ ఆస్పత్రిలోనే కా న్పులు జరిగేలా గ్రామాల్లో మహిళలకు అవగాహన కల్పించాలని చెప్పారు. పలువురు రోగులతో మా ట్లాడి దవాఖానలో అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. మందులు సరిగ్గా ఉన్నాయా లేదా అని ఫా ర్మసిస్ట్ వెంకట్రామ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. వి ధులకు ఆలస్యంగా వచ్చిన వైద్యురాలికి షోకాజ్ నో టీసు జారీ చేశారు.

## చర్చ లేకుండానే ముగిసిన సమావేశం



ప్రగతి నివేదికను చదువుతున్న అధికారి

ఊట్కూర్, జూన్ 28 : మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. మండల పరిషత్‌కు ఎన్నికలు జరిగి సభ్యుల పదవీ కాలం అయిదేళ్లు పూర్తవుతున్నందు నా శుక్రవారం చివరి సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో ధనుంజయగౌడ్ తెలిపారు. మండలంలో విద్య, వైద్యం, విద్యుత్ అంతరాయం వంటి సమ స్యలున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తా మన్న కొత్తరేషన్‌కార్డుల జారీ, రైతుబంధు, రైతు రు ణమాఫీ, కల్యాణలక్ష్మికి అదనంగా తులం బంగారం వంటి పథకాల కోసం ప్రజలు గంపెడాశతో ఎదురు చూస్తున్నారని అన్నారు. వీటిపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి హామీ రాకపోవడంతో స భ్యులు సైతం సభలో చర్చించలేదన్నారు. డీలర్లు స మయపాలన పాటించకపోవడంతో బియ్యం అందక లబ్ధిదారులు ఇబ్బందిపడుతున్నారని జెడ్పీటీసీ అశో క్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండలంలో జింకల బెడద అధికంగా ఉందని, సమస్యను ఎవరూ పట్టించుకో వడం లేదని బీజేపీ ఎంపీటీసీ సభ్యుడు హన్మంతు అన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ బీ ట్ ఆఫీసర్ సంతోష్‌కుమార్‌ను ఎంపీపీ ఆదేశించా రు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వ కుండా అంగన్‌వాడీలకు సరుకులను పంపిణీ చేస్తు న్నారని పెద్దజట్రం ఎంపీటీసీ కిరణ్‌కుమార్ ఆరోపిం చారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్, ఎంపీ టీసీ సభ్యులు శివప్ప, విజయలక్ష్మి, భీమమ్మ, డీటీ అమీర్, సూపరింటెండెంట్ కొండన్న, సీనియర్ అసి స్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఏవో గణేష్‌రెడ్డి, పీఆర్ ఏఈ జగత్‌చంద్ర, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ఏఈ వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో జాప్యంవద్దు



మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో రాఘవేందర్‌రావు

బాలానగర్/భూత్పూర్, జూన్ 28: వివిధ సమస్యలతో ప్రజాపాలన సేవాకేంద్రాలకు వచ్చే ప్రజల సమస్యలు పరి ష్కరించడంలో అధికారులు కాలయాపన చేయరాదని జెడ్పీ సీఈవో రాఘవేందర్‌రావు అన్నారు. శుక్రవారం బాలానగర్ మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవాకేం ద్రాన్ని ఆయన పరిశీలించారు. గృహజ్యోతి పథకాల కోసం ప్రజాపాలన కేంద్రానికి వస్తున్న దరఖాస్తులకు సంబంధించి ఆయన ఎంపీడీవో శరత్‌చంద్రబాబును వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భూత్పూర్‌లో గృహజ్యోతి దర ఖాస్తులను జెడ్పీ సీఈవో పరిశీలించారు. అనంతరం హరిత హారం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్, ఎంపీడీవో ప్రభాకరా చారి, ఎంపీవో శ్రీదేవి పాల్గొన్నారు.

## ఒకటి నుంచి ఆపరేషన్ స్మైల్

మహబూబ్‌నగర్, జూన్ 28: జిల్లాలో జూలై 1నుంచి ఆపరేషన్ స్మైల్-10 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబర్‌లో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ సమావేశంలో మాట్లాడారు. జూలై 31వరకు 14ఏండ్లలోపు వయస్సు గల బాలబాలికలను పనిలో పెట్టుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులంతా సమన్వయంతో పని చేయాలని చెప్పారు. బాల్యవివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

## రైతులు ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఏపీవో హర్షవర్ధన్

మాగనూరు జూన్ 28: రైతులు ఆర్థికంగా ఎదగాలని మా గనూరు ఇన్‌చార్జి ఏపీవో హర్షవర్ధన్ అన్నారు. శుక్రవారం వర్కూర్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. జాతీయ ఉ పాధి హామీ పథకంలో పండ్ల తోట పెంపకాలకు చిన్న, సన్న కారు రైతులు వారి గ్రామ పంచాయతీలో దరఖాస్తు పెట్టుకో వాలని సూచించారు. తోటల పెంపకంపై ఆసక్తి గల వారు ఫీ ల్డ్ అసిస్టెంట్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

పాలమూరు, జూన్ 28: మహబూబ్‌నగర్ 132కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మతు పనులు ఉన్నం దునా పట్టణంలో శనివారం ఉదయం 7గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యు త్ శాఖ ఎస్ఈ రమేశ్ తెలిపారు. పట్టణ ప్రజలు, పార్వల్లి సబ్ స్టేషన్, అభంగపట్నం సబ్‌స్టేషన్, హన్వాడ సబ్‌స్టేషన్, టంం కర సబ్‌స్టేషన్, మునిమోక్షం, నవాబుపేట ప్రజలు అంతరా యానికి సహకరించాలని కోరారు.

# ఫీజుల దోపిడీని నియంత్రించాలి



డీఈవో కార్యాలయం సమీపంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

నారాయణపేట, జూన్ 28: ప్రైవేట్ పాఠశాలల్లో అధికంగా ఫీజులు వసూలు చేయడాన్ని నియంత్రించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో డీ ఈవో కార్యాలయం ముట్టడి నిర్వహిం చి నిరసన చేపట్టారు. ప్రైవేట్ పాఠశాల ల్లో అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు ఇష్టం వచ్చిన ధరలకు అమ్మడం వల్ల పేద, మ ధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 24 వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డి మాండ్ చేశారు. అనంతరం డీఈవో అబ్దుల్ ఘనికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కా ర్యవర్గ సభ్యులు వినయ్, నగర కార్యదర్శి చరణ్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి వెంకటేశ్, కార్యకర్తలు వరుణ్, వెంకటేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

***మౌలిక వసతులు కల్పించాలి..***

జడ్చర్ల టౌన్, జూన్ 28 : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏబీ వీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఈవో కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించారు. కా ర్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయికుమార్, నాయకులు శివకుమార్, రవీంద్ర పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం చోరీ

జడ్చర్ల టౌన్, జూన్ 28: పట్టణంలోని శివారెడ్డి చికెన్ సెంటర్ వద్ద పార్కింగ్ చేసిన పల్సర్‌బైక్‌ను దుండగులు చోరీ చేశారు. పోలీసుల కథనం ప్ర కా రం.. జడ్చర్ల మండలం గుట్టకాడిపల్లికి చెందిన ఆం జనేయులు, నాలుగేండ్లుగా శివారెడ్డి చికెన్ సెంట ర్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రోజువారీగా మాది రిగానే ఈనెల 27న సాయంత్రం తన పల్సర్‌బైక్‌ను పార్క్ చేసి, డ్రైవింగ్ పనిమీద వెళ్లాడు. తిరిగి శుక్ర వారం ఉదయం శివారెడ్డి చికెన్‌సెంటర్ వద్దకు వచ్చి చూడగా, పార్కింగ్ చేసిన పల్సర్‌బైక్ కనిపించలేదు. ఎంత గాలించినా ఆచూకీ లేకపోవటంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

బాలానగర్, జూన్ 28: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై రవి తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లె పల్లి రహదారిపై పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టే బుళ్లు శంకర్, సుదర్శన్‌కు రాజాపూర్ వైపు వెళ్తున్న టిప్పర్ ఎదురుపడింది. రాజాపూర్ మండలం చెన్న వెల్లికి చెందిన ఎండీ లతీఫ్ అనుమతి లేకుండా ఇసు కను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి, ఠాణాకు తరలించారు. టిప్పర్ డ్రైవర్, యజమాని లతీఫ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవి తెలిపారు.

## అదుపుతప్పి టిప్పర్ బోల్తా

మహ్మదాబాద్, జూన్ 28 : అదుపు తప్పి టిప్పర్ బోల్తా పడడంతో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యా యి. ఈ ఘటన మండల కేంద్రం సమీపంలో రా మాలయం కొత్త బ్రిడ్జి వద్ద చోటుచేసుకున్నది. స్థాని కులు తెలిపిన వివరాలు ఇలా.. రోడ్డు విస్తరణ ప నుల్లో భాగంగా రామాలయం దగ్గర నూతన వం తెన నిర్మాణం చేపట్టేందుకు రోడ్డు పక్కన గుంతలు తీయగా కంకర డస్ట్‌తో వస్తున్న టిప్పర్ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో గంటపాటు వాహనాలు నిలి చిపోవండంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రోడ్డు విస్తరణ సిబ్బంది రెండు ఇటా చీలు తీసుకొచ్చి టిప్పర్‌ను రోడ్డు మధ్య నుంచి తొల గించారు. గంటపాటు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.



బోల్తాపడిన టిప్పర్‌ను హిటాచీల ద్వారా తొలగిస్తున్న సిబ్బంది

## ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన 'ఆల'



ఎంపీపీ నాగార్జునరెడ్డిని పరామర్శిస్తున్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), జూన్ 28 : అడ్డాకుల ఎంపీపీ దోనూరు నాగా ర్జునరెడ్డి కుటుంబాన్ని శుక్రవారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటే శ్వర్‌రెడ్డి, అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఈనెల 22న నాగార్జునరెడ్డి తండ్రి వెంకట్రామారెడ్డి మృతిచెందాడు. వి షయం తెలుసుకున్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. అదేవిధంగా అడ్డాకుల మండలంలోని శాఖాపూర్‌కు చెం దిన బీఆర్ఎస్ కార్యకర్త సత్యారెడ్డి ఇటీవల మృతిచెందాడు. బాధిత కు టుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే అదే గ్రామానికి చెందిన పట్నం సాయిరాం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందు తుండగా, పరామర్శించారు. ఆల వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీని వాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహెమూద్, విజయ్‌కుమార్‌రెడ్డి, జయన్నగౌడ్, రమేశ్‌గౌడ్, ఖాజాగోరీ, సత్యనారాయణరెడ్డి, నర్సింహారెడ్డి, మన్యంకొండ, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

***అన్నాసాగర్‌లో..***

భూత్పూర్, జూన్ 28 : మండలంలోని అన్నాసాగర్‌కు చెందిన బాల వర్ధన్‌రెడ్డి నెల రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. శుక్రవా రం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధితుడిని పరామర్శించారు. ఆల వెంట అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాజ, బీఆర్ఎస్ నాయకులు రాజారెడ్డి, షాకీర్, సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పాలమూరు, జూన్28:స్థానిక ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశా లలో 2024-25 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల కోసం నోటి ఫికేషన్ జారీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మావతి తెలిపారు. అం దుకు ఇంగ్లిష్, తెలుగు, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, కామర్స్, బీబీఏ, కంప్యూ టర్‌సైన్స్ అప్లికేషన్స్, స్టాటిస్టిక్స్, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీలో అతిథి అధ్యాపకుల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకు నెట్, ఎస్ఎల్ఈటీ, సెట్, పీహెచ్‌డీ అర్హత ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, అభ్యర్థులు పూర్తి బయోడేటాతో జూలై-2లోపు దరఖాస్తుకు ధ్రువపత్రా లను జతపరిచి కళాశాలలో సమర్పించాలని సూచించారు. అభ్యర్థులకు 3న ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టులకు..

మహ్మదాబాద్, జూన్ 28: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ క ళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళా శాల ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో తెలు గు, బాటనీ, కెమిస్ట్రీ, కామర్స్, ఇంగ్లిష్, జువాలజీ, అర్థశాస్త్రం సబ్జెక్టులు బోధించేందుకు పీజీ,(ఎంఏ, ఎంఎస్సీ) అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చే సుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 77803 71321ను సంప్రదించాలని తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో..

నారాయణపేట టౌన్, జూన్ 28: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో 2024-25 విద్యా సంవత్సరానికిగానూ అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నారాయణగౌడ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. స్టాటిస్టిక్ 1, ఇంగ్లిష్ 1, తెలుగు 2, ఉర్దూ 2, ఎకనామిక్స్ 1, హిస్టరీ 1, పొలిటికల్ సైన్స్ 1, కంప్యూటర్ సైన్స్ 2, బోటని 1 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులు జులై 1లోపు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

## క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు

భూత్పూర్, జూన్ 28 : మండలంలోని తాటిపర్తిలో పీహెచ్‌సీ ఆధ్వ ర్యంలో క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలను శుక్రవారం నిర్వహించినట్లు సీహె చ్‌వో అయూబ్‌ఖాన్ తెలిపారు. 15రోజుల నుంచి దగ్గు ఉన్న వారు పరీ క్షలు చేయించుకోవాలన్నారు. దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, బరువు తగ్గడం, రాత్రిళ్లు చెమటలు వచ్చేలాగా క్షయవ్యాధి లక్షణాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ సంధ్యాకిరణ్మయి, రబ్బు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ చేయాలి

నారాయణపేట టౌన్, జూన్ 28: మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ అం డ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) గౌరవ అధ్యక్షుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం కోరారు. శుక్రవారం పట్టణంలోని సీవీఆర్ బం గ్లాలో యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డికి విన తిపత్రం అందజేశారు.

## ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి

పాలమూరు, జూన్28: ఉన్నతమైన కలలు కని భవిష్యత్‌పై భరోసా కలిగి ఉండాలని పాలమూరు విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధు సూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పీయూలోని స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం పీజీ ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్ మాట్లాడుతూ సబ్జెక్ట్ నిపు ణులతో అధ్యయన తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్య క్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.భూమయ్య పాల్గొన్నారు.

## మత్స్యకారులకు స్కిల్ టెస్టులు రద్దు చేయాలి

ధన్వాడ, జూన్ 28: గ్రామీణ ప్రాంత నిరుపేద మత్స్యకారుల శ్రేయ స్సును దృష్టిలో పెట్టుకొని మత్స్యకారులకు నిర్వహిస్తున్న స్కిల్ టెస్టును రద్దు చేయాలని మత్స్య సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిము లు నాయుడు, మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్ర వారం మండల కేంద్రంలోని మత్స్య సహకార భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మత్స్య సహకార సం ఘంలో సభ్యులుగా చేరే వారికి స్కిల్ టెస్టులు నిర్వహించాలని, టెస్టులో పాస్ అయినవారికే సభ్యత్వం ఇవ్వాలనే ప్రభుత్వ నిబంధనను తొలగిం చాలని డిమాండ్ చేశారు.

## ఫుడ్‌లో సింథటిక్ కలర్ వాడితే క్రిమినల్ కేసు

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 28: మహబూబ్‌నగర్ పట్టణంలో శుక్రవారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ పలు టిఫిన్ సెంటర్‌లు, మెస్, రెస్టా రెంట్‌లను పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా అనుమానం వచ్చిన ఓ హోటల్‌లో చికెన్ బిర్యానీ శాంపిల్స్ తీసుకొని స్టేట్ ల్యాబొరేటరీకి పంపిం చామన్నారు. సింథటిక్ కలర్స్ గానీ, నాసిరకం వస్తువులు వాడినట్లు తేలితే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలి

మరికల్, జూన్ 28: విద్యార్థులు చదువుపై శ్రద్ధ కనబర్చాలని మరికల్ ఏఎస్సై మసూద్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల కేం ద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పలు సూ చనలు చేశారు. పోలీస్ కళాజాత బృందం బాలకార్మిక వ్యవస్థ, సైబార్ నేరాలు, తదితర వాటిపై అవగాహన కల్పించారు.

## ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పీవీ

మహబూబ్‌నగర్ అర్బన్/మక్తల్, జూన్ 28: దేశ ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఆద్యుడు పీవీ నర్సింహారావు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్, మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.